నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
శుక్రవారం
01 ఆగస్టు,2025

# డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు బహుపరాక్‌గా ఉండాలి

**దెందులూరు జులై 31 నవభూమి :** డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు బహు పరాక్‌గా ఉండాలని వర్షాకాలంలో విజృంభించే అవకాశం ఉందని ప్రజలందరూ నీటి నిల్వ ప్రాంతాలను వారానికి రెండుసార్లు కడిగి మూతలు పెట్టుకోవాలని మోతే వారి తోట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస సూచించారు స్థానిక ఏలూరు అశోక్ నగర్ ఏటిగట్టు ప్రాంతంలో " జాతీయ డెంగు వ్యతిరేక మాసోస్తవ " ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలు వైరస్ వల్ల సంక్రమిస్తుందని, ఆడ ఏడిష్ దోమ కుట్టడం వలన ఒకరి నుండి ఒకరు సంక్రమిస్తుందని డెంగ్యూ దోమ మంచినీటి నిల్వా ప్రాంతాలైన డ్రమ్ములు నీళ్లతోట్టేలు, నూతులు, వర్షపానీటి నిల్వ ప్రాంతాలు, వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు ఫ్లవర్ వాసులు రుబ్బురోలు, ఫ్రిజ్ వెనుక బాక్స్,ఎయిర్ కూలర్స్, మొదలు ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి వారానికి 1,2 సార్లు కడిగి మూతులు పట్టుకోవాలని పనికిరాని వస్తువులు విసర్జించాలని నీటి నిల్వ ప్రాంతాలలో వాడేసిన ఇంజిన్ ఆయిల్ గాని ఎబెట్ ద్రావణాన్ని పిచికరి చేయాలని సాయంత్రం సమయాల్లో కిటికీలు వేసుకోవాలని, దోమ తెరలు వాడాలని సూచించారు డెంగు మలేరియా పరీక్షలు ఉచితంగా చేస్తారని ప్రతీ పట్టణ ఆరోగ్య కేంద్రాలలోను ఉచితంగా చేస్తారని ఎవరైనా జ్వరంతో బాధపడుతుంటే అశ్రద్ధ చేయకుండా వైద్యులు వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు, మలేరియా ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ స్వామి మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు సునీత రాణి, శానిటేషన్ సెక్రటరీ అరుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



## దెందులూరు ఎమ్మెల్యేకు పూల మొక్క అందించి స్వాగతం పలికిన గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు గోవాడ



**దెందులూరు జులై 31 నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూనే అటు ప్రభుత్వాన్ని ఇటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా చూస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలను వేగంగా చేస్తూ చేయిస్తున్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చేస్తున్న కృషి మరి ఏ రాజకీయ నాయకుడు చేయలేరని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ నాగరాజు అన్నారు. గురువారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో సుపరిపాలనపై తోలి అడుగు కార్యక్రమంలో భాగంగా సాయంత్రం మూడు గంటలకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చింతమనేని ప్రభాకర్కు గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ నాగరాజు పూల మొక్కను అందించి రాష్ట్ర టిడిపి ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు స్వాగతం పలికారు.

## పెదవేగి మండలం విద్యాశాఖ అధికారిగా త్రిపుర సుందరి దేవి

### స్వాగతం పలికిన పలు ఉపాధ్యాయులు





**దెందులూరు జులై 31 నవభూమి :** పెదవేగి మండలంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తూనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తానని పెదవేగి మండలంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణశాతం నూరు శాతం జరిగేలా అందరం కలిసి పని చద్దామని పెదవేగి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బి త్రిపుర సుందరీ దేవి అన్నారు. గురువారం పెదవేగి మండలం లోని అన్ని పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తన వంతు కృషి చేస్తానని నూతన ఎంఈఓ 1 గా బాధ్యతలు చేపట్టిన బి త్రిపుర సుందరీ దేవి పేర్కొన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆమె మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో విద్యా శాఖలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్యావ్యాప్తికి కృషి చేయడంతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ 1 సుందరి దేవిని పలువురు ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నాగార్జున, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, శ్రీను, కుమార్, రమణ, ఎండి షఫీ, గుప్తా శీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భీమడోలులో కొత్తపల్లి చంద్రమౌళి ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా డిఎల్‌పిఓ అధికారుల బృందం పరిశీలన

**దెందులూరు జులై 31 నవభూమి :**ఏలూరు జిల్లా భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలో తనపై వ్యక్తిగత కక్షలతోనే తన ప్రహరీ గోడ అక్రమంగా పంచాయతీ కార్యదర్శి తొలగించినట్లు భీమడోలు గ్రామానికి చెందిన కొత్తపల్లి చంద్రమౌళి అనే వ్యక్తి జిల్లా కలెక్టర్కు ఎస్సీ ఎస్టీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విచారంలో భాగంగా ఫిర్యాదు దారుడు ఇచ్చిన అర్జీ విచారించేందుకు జిల్లా పంచాయతీ బి ఎల్ పి ఓ అధికారి బృందం భీమడోలు పంచాయతీ గ్రామంలో పర్యటించారు. దీనిపై స్థానికులు గ్రామస్తులతో కలిసి అధికారుల సమక్షంలో విచారణ చేయగా కొత్తపల్లి చంద్రమౌళి నిర్మించిన ఇల్లు కి సంబంధించి పట్టా గాని ఆ ఇంటికి సంబంధించిన అనుమతులు గాని లేవని మరియు రోడ్డుకు కనీస స్థలం వదలకుండా డ్రైనేజీ పై ప్రహరీ గోడ ఏర్పాటు చేయడంతో పాటు అదనపు మరో గోడను సైతం డ్రైనేజీలో ఆక్రమించి నిబంధనలకు వ్యతిరేకంగా ఇల్లు కట్టాడని ఇంటి వెనక ఉన్న బోదే సైతం మొత్తం ఆక్రమించారని విచారణలో తేలింది. దీంతోపాటు గ్రామస్తులు స్థానికులు విచారణ అధికారులకు ఫిర్యాదు చేసిన ఆక్రమణదారుడు డ్రైనేజీ బోదేపై అక్రమ నిర్మాణం నిర్మించడం వలన వర్షాకాలంలో వర్షపు నీరు కాలువ లేకపోవడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్ళకుండా ఇళ్ల మధ్యలో రోడ్డుమీద నీరు నిలిచిపోతున్నాయని గ్రామస్తులు సానికులు డిఎల్ పీ వో అధికారులకు తెలిపారు.



# కాంట్రాక్ట్‌ల కోసం 'కియా' పైనా వేధింపులు

- వైయస్సార్సీపీ పీఏసీ మెంబర్, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆగ్రహం
- ఇలా అయితే రాయలసీమలో పారిశ్రామిక సంస్థలు కనుమరుగు
- కూటమి నేతల అరాచకంతో పరిశ్రమలు విలవిల



**అనంతపురం జూలై 31 నవభూమి బ్యూరో** :రాష్ట్రంలోని పరిశ్రమలపై కాంట్రాక్ట్‌లు, కమీషన్ల కోసం కూటమి నేతలు చేస్తున్న దౌర్జన్యాలతో పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితిని కల్పిస్తున్నారని మాజీ ఎంపీ, వైయస్ఆర్‌సీపీ పీఏసీ సభ్యుడు తలారి రంగయ్య మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాయలసీమలోని కియా కంపెనీపైన కూడా తాజాగా కూటమి నేతలు కాంట్రాక్ట్‌లన్నీ తమకే ఇవ్వాలంటూ చేస్తున్న వేధింపులతో సంస్థ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలో సిమెంట్, సోలార్, పంప్డ్ విద్యుత్ ప్రాజెక్ట్‌లు, ఇప్పుడు కియా ఇలా ప్రతి దానిని వదిలిపెట్టకుండా కూటమి నేతలు చేస్తున్న వేధింపులు, దాడులతో పరిశ్రమలు మూతపడటమో, ఇక్కడి నుంచి తరలించుకుని పోవడమో తప్పదనే భావన కలుగుతోందని ధ్వజమెత్తారు. ఇదేనా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తానంటున్న విజనరీ చంద్రబాబు పాలన అని ప్రశ్నించారు. ఇంకా ఆయనేమన్నారంటే... పెట్టుబడులు తెచ్చే విధానం ఇదేనా.? కూటమి ప్రభుత్వం వచ్చాక సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పిన మాటలన్నీ అబద్ధాలని తేలిపోయింది. సంపద సృష్టించకపోగా ఉన్న సంపదను విచ్చలవిడిగా పంచుకుని తింటున్నారు. ఇసుక, మట్టి, క్వార్ట్జ్, లిక్కర్, ఉద్యోగాలు, కాంట్రాక్టులు.. ఏదీ వదలకుండా దోచేస్తున్నారు. ఇవి చాలదంటూ వరిశ్రమలపైన కూడా కూటమి నేతలు దృష్టి సారించారు. అన్ని వరిశ్రమల్లోనూ తమకే కాంట్రాక్ట్‌లు, కమిషన్లు, ఉద్యోగాలు ఇవ్వాలంటూ దౌర్జన్యాలకు దిగుతున్నారు. రాయలసీమలో పలువురికి ఉపాధిని కల్పిస్తున్న కియా కంపెనీపైనా ఇదే తరహాలో వేధింపులు ప్రారంభించారు. చివరికి సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా బెదిరించి, బయటకు పంపిస్తున్నారు. ప్రభుత్వం మారగానే గతంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్‌లను తొలగించి, తమకు చెందిన వారికే ఇవ్వాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. చివరికి కియాను కూడా తరిమేస్తారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు సీఎం చంద్రబాబు సింగపూర్ వంటి దేశాలకు వెళ్ళి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. తమ కూటమి పార్టీల నేతలు చేస్తున్న దుర్మార్గాలు మాత్రం ఆయనకు కనిపించడం లేదు.పథకాలను ఎగ్గొట్టేందుకు కొత్త ఎత్తులు:పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అనేది గత మూడు దశాబ్దాలుగా వింటున్నదే. కొత్తగా ఇంకో 'పీ' ని చేర్చి ప్రజలను మోసం చేసే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు తెరదీశారు. అన్ని వర్గాల్లో ఉన్న పేదలకు సాధికారత కల్పించడమే ఎజెండాగా ఉండాలే కానీ వారిని రాజకీయ పార్టీల వారీగా వర్గీకరించడం, కేవలం తన పార్టీకి చెందిన వారికే ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని చెప్పడం దుర్మార్గం. రాష్ట్రంలోని ప్రజలందరినీ సమానంగా చూస్తానని, ఎవరిపైనా పక్షపాతం చూపించను అని రాజ్యాంగంపై ప్రమాణం చేసి సీఎంగా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు ఈ రకంగా మాట్లాడటం ద్వారా తన పదవికే మచ్చ తెచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతినెలా పింఛన్ లబ్ధిదారుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కొత్త పింఛన్ కోసం టీడీపీ నాయకుల ఇళ్లకు కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు, యానిమేటర్లు, డీలర్లను తొలగించేశారు. ఏడాదికి 4 లక్షల కొత్త ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ఈ నాయకులు, ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను వరుసపెట్టి పీకిపారేస్తున్నారు. నాడు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు:వైయస్సార్సీపీ హయాంలో వైయస్ జగన్ సీఎంగా సంక్షేమ పథకాల కోసం కేటాయించిన ప్రతి రూపాయి ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చేరింది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేర్చిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. ప్రజలను ఆత్మగౌరవంతో బతికేలా వెన్నుదన్నుగా నిలిచారు. పావర్టీ ఐడెంటిఫికేషన్ ఆఫ్ పూర్ (పీఐపీ), పావర్టీ రూరల్ అప్రైజల్ (పీఆర్ఏ)ల ద్వారా పేదరికంలో ఉన్న నిజమైన లబ్ధిదారులను గుర్తించి సామాజిక అసమానతలు లేకుండా చేశారు. కులాలు, పార్టీలు, ప్రాంతాలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేశారు.

### దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో

# వైయస్ జగన్ ఒకరు

- వైయస్ జగన్ పర్యటనలను అడ్డుకోవడం ఎవరితరం కాదు
- చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- వైసిపి జిల్లాఅధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి



**అనంతపురం, జూలై 31 నవభూమి బ్యూరో:**అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఅనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రజల వద్దకు వెళ్తున్నాడంటే ప్రభుత్వం భయపడిపోతోంది. వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనం రాకుండా అడ్డుకుంటున్నారు. నెల్లూరు పర్యటన సమయంలో గ్రామాల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం.. కంచెలు వేయడం.. వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటి? ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు.గతంలో చంద్రబాబు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇంత అధ్వానంగా ఎప్పుడూ చూడలేదు. అప్పుడెప్పుడో కరెంట్ చార్జీలపై ప్రజలు ఆందోళనలు చేస్తే గుర్రాలతో తొక్కించారు. వైఎస్ జగన్ పర్యటలను అడ్డుకోవడం ఎవరి తరం కాదు..దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్ జగన్ ఒకరు..జనం నుంచి జగన్‌ను ఎవరూ వేరుచేయలేరు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకిరణాలను ఎలా అయితే అడ్డగించలేరో ఇది కూడా అంతే..ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.ఐఏఎస్, ఐపీఎస్‌లు స్వతంత్రంగా పని చేయండి. మీరు వారి చెప్పుచేతల్లోకి వెళితే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.వైసీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న కుట్రలతోనే అక్రమ అరెస్టులు.. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసిన వారిని అరెస్ట్ చేశారు. అక్రమ కేసులు, అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ భయపడదు.నెల్లూరుకు వైఎస్ జగన్ వెళ్తున్న సమయంలో ప్రభుత్వం తీరును చూసి దేశమంతా విస్మయం చెందతోంది. వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే.. 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. మరి పులివెందుల ఎమ్మెల్యే బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారు ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. అవినీతిలో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అన్యాయం జరిగితే ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నాం. అందరి చిట్టా అందులో పెడతాం. అన్నీ కౌంట్ అయితాయి.అధికార పార్టీ ఎమ్మెల్యేలు మమ్మల్ని నియోజకవర్గాలకు రానివ్వమని అంటారు. మీటింగ్‌లు పెట్టుకోకూడదని అంటారు. ఇది మంచి పద్ధతి కాదు.కూటమి ప్రభుత్వంలో అందరి పాపాలు లెక్కిస్తున్నాం.అధికార పార్టీ నేతలు చేస్తున్న అన్యాయాలు మర్చిపోకుండా ఎప్పటికప్పుడు యాప్‌లో భద్రపరుస్తాం. అధికార మార్పిడి జరిగాక ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజాస్వామ్యబద్ధంగానే వేస్తాం.


### అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం

# అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, జులై 31 నవభూమి** :అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,80,418 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటివరకు 2,74,210 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 5,579 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 629 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం



ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు.

జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలని, ప్రతి రైతుకు లింక్ షేర్ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని "మీ స్థితిని తెలుసుకోండి" ఎంపిక ద్వారా రైతులు అర్హత అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చున్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ ఆశోక్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, పాల్గొన్నారు.

## కేజీబీవీ వసతి గృహంలో అడ్మిషన్లను ప్రారంభించిన ఎరిక్షన్ బాబు








**పెద్దారవీడు-నవభూమి:** పెద్దారవీడు మండలం ఏనుగుల దిన్నె పాడు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీవీబీ కేటగిరి 4 బాలికల వసతి గృహ అడ్మిషన్లను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహ సముదాయాలను ప్రారంభించారు. ఈ వసతి గృహం ఎంతో మంది పేద విద్యార్థినులకు ఉపయోగకరంగా ఉంటుందని, దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో . జి. సి డి. ఓ..హేమలత మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శనివారపు పేట సహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షుడుగా కోనేరు వంశీ



**దెందులూరు జులై 31 నవభూమి:** ది. శనివారపు పేట విశాల సహకార పరపతి సంఘం నూతన చైర్ పర్సన్ గా బాధ్యతల స్వీకరించిన టీడీపీ యువనేత కోనేరు వంశీ కృష్ణా , ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శనివారపుపేట సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా ఎంపికైన వంశీ కృష్ణా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకేటను అందజేశారు. డైరెక్టర్ గా కె మహేష్, ఎస్ రామ్మోహన్ రావు లను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లుగా కె మహేష్,సోమిశెట్టి రామ్మోహనరావు లను చింతమనేని ప్రభాకర్ అభినందించారు

## కొవ్వలి ప్రభుత్వ చేపల పెంపకం కేంద్రంలో 30 లక్షల చేప పిల్లలు సిద్ధం చేస్తున్నాం

### గత వైసిపి ప్రభుత్వంలో నిర్లక్ష్యం నీడలో కొవ్వలి మత్స్య క్షేత్రం

### కూటమి ప్రభుత్వంలో పెరిగిన మత్స్య సంపద



**దెందులూరు జులై 31 నవభూమి :** గత వైసిపి ప్రభుత్వం మండలంలోని కొవ్వలి గ్రామంలో ఉన్న 25 ఎకరాల ప్రభుత్వ మత్స్య క్షేత్రం సక్రమంగా పట్టించుకోక సామర్థ్యం మేరకు చేప పిల్లలు ఉత్పత్తి చేయలేదు. దీంతో గతంలో కొవ్వలిలోని ప్రభుత్వ మత్స్యక్షేత్రంలో సంవత్సరానికి సుమారుగా రెండు లక్షల పిల్లలను మాత్రమే అభివృద్ధి చేసి రిజర్వాయర్లో విడుదల చేసేవారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొవ్వలి మత్స్యక్షేత్రం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు చెరువులను పూడికచేతన తీసి సక్రమంగా నీరు అందేలా చర్యలు తీసుకుని చేపల పెంపకం పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో గత సంవత్సరం ఐదున్నర లక్షల చేప పిల్లలు సహజ జలవనురులైన గోదావరి నాగిరెడ్డి గూడెం రిజర్వాయర్ జల్లేరు ,పోగుండ జలాశయాలలో విడుదల చేయడం జరిగింది. కాగా కొవ్వలి ప్రభుత్వ మత్స్య క్షేత్రం నకు ఈ సంవత్సరం 30 లక్షల చాప పిల్లలను ఉత్పత్తి లక్ష్యముగా ప్రభుత్వము చే నిర్దేశించబడినది.ఇప్పటికే దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు మత్స్యశాఖ ఉన్నత అధికారులు ఆదేశాలతో ప్రభుత్వ మత్స్య పెంపక కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా పిచ్చి మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో పనిచేస్తున్నామని మత్స్య అధికారి సతీష్ తెలిపారు






## తప్పు చేసినా వాళ్ళకి తప్పక శిక్షపడాలి

**కోసిగి.జులై31 (నవభూమి)** సమాజంలో తప్పు చేసినవారు ఎంతటి వారైనా వారికి న్యాయస్థానం పరంగా తప్పకుండా శిక్ష పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ నూతన డిఎస్పీ భార్గవి అన్నారు. గురువారం నాడు కోసిగి .మండలం పరిధిలోని చిన్న బొంపల్లి గ్రామంలో భర్త భార్యను హత్య చేసిన సంఘటన కు సంబంధించి నేర స్థలాన్ని పరిశీలించి హత్యకు సంబంధించి క్లూస్ టీమ్ సహాయంతో అన్ని ఆధారాలు సేకరించినట్లు ఆమె తెలిపారు. .అనంతరం డిఎస్పీ భార్గవి కోసిగికి వచ్చి సిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో పోలీస్ పరంగ నేరాల అదుపునకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కోసిగి మండలంలో జీవనోపాధి కోసంప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెల్లుతుంటారని తెలిసిందన్నారు.అలాగే అక్షరాస్యత లో కూడా కోసిగి మండలం బాగా వెనుకబడిన ప్రాంతంగా ఉన్నట్లు కనిపిస్తుందని అన్నారు. పోలీస్, పాత్రికేయులు, విద్యావంతుల సమిష్టి కృషితో నే ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి వారిని అభివృద్ధి వైపు నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు సమాజంలో ఫోర్ట్ ఎస్టేట్ గా ఉన్న పాత్రికేయులు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి మరి ఎక్కువగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం డీఎస్పీ భార్గవి సిఐ మంజునాథ్, ఎస్సై హనుమంత రెడ్డి,లతోపాటు పాత్రికేయుల తో కోసిగి మండలంలోని అన్ని పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయన్నపాలెంలో నూతన ఫాంట్రాక్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని




**దెందులూరు జులై 31 నవభూమి** :రైతుల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారం అందిస్తుందని రైతులే దేశానికి వెన్ను ముక్క అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామానికి చెందిన బొద్దు సురేష్ చెందిన నూతన ఫాం టెక్ ట్రాక్టర్ ను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొద్దు నరేంద్ర,నాయకులు

## ప్రతి ఒక్కరూ ఆదర్శవంతమైన జీవన విధానం కలిగి ఉండాలి

### జాతీయ పాస్టర్ ఫెడరేషన్ కార్యదర్శి,దైవజనులు జీవన్ కుమార్



**దెందులూరు జులై 31 నవభూమి** : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి దేవునికి ఇష్టమైన రీతిలో తోటి వారికి సహాయం చేస్తూ జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు ఇంటర్నేషనల్ పాస్టర్ ఫెడరేషన్ కార్యదర్శి సత్రంపాడు దైవజనులు బ్రదర్ జీవన్ కుమార్ అన్నారు. గురువారం ఏలూరులోని సత్రంపాడు చర్చిలో ప్రముఖ దైవజనులు బ్రదర్ జీవన్ కుమార్ సంఘస్తులు కొరకు రోగుల కొరకు యువత విద్యార్థుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి మంచి జీవనం వైపు సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా మంచి ప్రేమ దయ కరుణ ప్రజలకు పంచుతూ జీవన కొనసాగుతూ ఉండాలని జీవన్ కుమార్ అన్నారు


## ఎలక్ట్రికల్ వర్కర్ యూనియన్ సమావేశం



**దెందులూరు జులై 31 నవభూమి** :ఇఫ్టూ అనుబంధ యూనియన్ హేలాపురి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ఆధ్వర్యంలో. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం గురువారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్లు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది, ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆగస్టు 20వ తేదీన శ్రీకాకుళంలో భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ హక్కుల సాధన తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్య చరణను ప్రకటించేందుకుగాను రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు జరుగు ఈ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా శ్రీకాకుళంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు, ఇఫ్టూ.జిల్లా ప్రధాన కార్యదర్శి బద్ద శ్రీనివాసరావు, అసోసియేషన్ నాయకులు, బత్తిన శ్రీనివాసరావు,అనుపోజు ఉమ విజయ సాయి, మైచర్ల శంకర్ రావు ,పిట్టా తరుణ్ సాయి కుమార్,తీడ సాయి కుమార్, సిరిగిరి సత్యనారాయణ,కాకర్ల సహదేవుడు,నెమల కృష్ణా,వి జనార్ధన్, గుడివాడ లీలా ప్రసాద్,సిహెచ్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు బిజెపి బలోపేతానికి కృషి చేస్తానన్నారులి

## పౌరహక్కులపై యానాది కాలనీలో అవగాహన

**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జులై 31:** పౌరహక్కులపై మండలంలోని కోగిలేరు కాలనీలో మండల స్థాయి అధికారులు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తహశీల్దార్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. అలాగే శాఖల వారి అధికారులు యానాదివాసులకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులపై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించడంతో తమ ఇళ్లపై చింతకొమ్మలు తీసివేయాలని యానాది కాలనీవాసులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన ఇన్చార్జి తహశీల్దార్ రమేష్ మాట్లాడుతూ రెండ్రోజుల్లో చింత కొమ్మలు తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, ఇన్చార్జి ఎంపీడీవో శారదాదేవి, ఎంఈఓ గోపాల్ రెడ్డి, ఏపీఎం నీరజ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్పన, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, వీఆర్వో శివ, సీసీ కొండారెడ్డి, బాలునాయక్, పవన్, నాయకులు నాగేశ్వరరావు, రామచంద్ర, మంజు, ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు మంజునాథ్, తిప్పన్న, జయరాం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కరువు చంద్రబాబు కవల పిల్లలు

- గత ఏడాది ఖరీఫ్ రబీలో ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ ఇవ్వలేదు
- రైతులకు అన్నదాత సుఖీభవ ఇప్పటికీ ఇవ్వలేదు
- రైతు ద్రోహి చంద్రబాబు నాయుడు




**అనంతపురం, జులై 31 నవభూమి బ్యూరో** :అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది మారిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కోరల్లో చిక్కుకుంది. రైతాంగంపై వరుణుడి కటాక్షం లేదు.. పాలకుల కరుణ లేదు..వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 15 లక్షల ఎకరాలు ఉంది. కానీ ఈ ఏడాది కార్తెలు అయిపోయినా ఇప్పటి వరకు కేవలం 3.94 లక్షల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగు చేశారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశనగ 8 లక్షల ఎకరాలకు పైగా సాగు చేసేవారు. కానీ నేడు 1.63 లక్షల ఎకరాల్లోనే విత్తనం సాగు చేశారు.ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగు విషయంలో ఆలోచన చేసే పరిస్థితి లేదు. రైతాంగం, వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులపై జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆలోచన చేయకుండా కాలయాపన చేస్తున్నారు.వ్యవసాయ అధికారుల నుంచి కలెక్టర్ వరకు కరువు పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో ప్రణాళిక రూపొందించుకోలేదు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. 'చంద్రబాబు వస్తూ వస్తూ వెంబడే కరువు తీసుకొస్తారు. కరువు%–%చంద్రబాబు కవలపిల్లలు. ఆనాడు అపరభగీరథుడు పైనుంచి గంగను తీసుకొచ్చినట్లు చంద్రబాబు ఎప్పుడొచ్చినా కరువు తీసుకొస్తాడు" అని రాయలసీమ లో అంటుంటారు. గత ఏడాది, ఈ ఏడాది పరిస్థితులు చూస్తే అలాగే ఉంది. తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నాయి. అవి సముద్రం పాలవుతున్నా ప్రణాళిక లేక పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు.వైఎస్ జగన్ హయాంలో ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించేది. చంద్రబాబు వచ్చాక రైతులే ప్రీమియం చెల్లించాలని నిబంధన పెట్టారు. బీమా ప్రీమియం చెల్లింపు గడువు ముగిసినా చాలా మంది రైతులు కట్టలేదు.వైఎస్ జగన్ హయాంలో పీఎం కిసాన్‌తో కలిపి రైతు భరోసా కింద ఏటా రూ.13500 పెట్టుబడి సాయం అందజేశాం. గత ఎన్నికల సమయంలో కేంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక కేంద్రంతో కలిపి ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది రైతుకు ఎగనామం పెట్టారు. ఈ ఏడాది కేంద్రంతో ముడిపెడుతున్నారు.వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో దాదాపు 53 లక్షల 58 వేల మంది రైతులకు రైతు భరోసా అందజేశాం.ఉమ్మడి అనంతపురంలో వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు 5 లక్షల 74 వేల మందికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందజేశాం.కూటమి ప్రభుత్వంలో ఇప్పుడిస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఎంత మందికి ఇస్తారో తెలియదు. రైతులు ఈ%–%కేవైసీ, ఎన్‌పీసీఐ లింక్ కష్టాలు పడుతున్నా అధికార యంత్రాంగానికి పట్టడం లేదు. హెచ్ఎల్‌సీ కింద అక్కడక్కడా నాట్లు వేద్దామనుకుంటే ఎరువుల కొరత వేధిస్తోంది. రెండు నెలల క్రితమే మీడియా సమావేశంలో ఎరువుల ప్రస్తావన తెచ్చాం. కానీ ప్రభుత్వంలో స్పందన లేదు.ఈ రోజు రైతాంగం బ్లాక్‌లో ఎరువులు కొంటున్న పరిస్థితి. అక్కరకు లేని ఫర్టిలైజర్స్ కొంటేనే ఎరువులు ఇస్తామంటున్న పరిస్థితి ఉంది. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతాంగాన్ని ముంచుతున్నారు.లిఓ వైపు భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. బోర్లన్నీ ఎండిపోతున్నాయి. రిగ్గులు రేట్లు పెంచేశారు. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువ. ఆ రైతుల పరిస్థితి కూడా దారుణంగా ఉంది.ఇప్పటికైనా మంత్రులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయంపై సమీక్ష చేయండి. గత ఏడాది ఖరీఫ్, రబీలో ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు.ఈ ఏడాది కూడా అదే పరిస్థితి తెస్తారా? ఐఏబీ (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్) సమావేశం ఇంకా పెట్టలేదు. నీరు ఉన్నా తెచ్చుకోలేని పరిస్థితి ఉంది.మేం రైతులు, ప్రజాసమస్యలపై మాట్లాడితే దూషించడం వరకే ప్రజాప్రతినిధులు పరిమితం అవుతున్నారు. ఇలాంటి దారుణ పరిస్థితి ఎన్నడూ చూడలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటనలకే పరిమితం కావద్దు. రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలి.లిసంక్షేమ పథకాల్లో ఎలా కోతలు పెట్టాలా? అనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉంది. తల్లికి వందనం కూడా అలాగే చేశారు. ఇప్పుడు అన్నదాత సుఖీభవలో కూడా కొర్రీలు పెట్టి రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదు. రైతు భరోసా కేంద్రాలు ఉన్నా అక్కడ సిబ్బందిని వాడుకోని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది.వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాల కారణంగా జిల్లాలో వలసలు తగ్గిపోయాయి. కానీ నేడు మళ్లీ వలసలు ప్రారంభం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే కలిసి వచ్చే పార్టీలు, రైతులతో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నాం.

### ఇచ్చిన మాట ప్రకారం

# మరో హామీ నెరవేరుస్తున్నారు

- ఆగస్టు 2న అన్నదాత -సుఖీభవ అమలుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుంది
- ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి



**అనంతపురం జులై 31 నవభూమి** :కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మరో కీలకమైన హామీని నెరవేర్చబోతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీ నుంచి అమలు చేస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలు ఏంటో తెలుసన్నారు. ఇప్పటికే వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించారన్నారు. ఇప్పుడు ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు గాను మొదటి విడతగా వారి అకౌంట్లో 7 వేల రూపాయలు నిధులు జమ చేయడం జరంగాంతం దన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యం లో రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడు తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ధన్యవాదాలు తెలియజేశారు.లిసింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లారు. సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహించి ఏపీని ప్రమోట్ చేశారని అన్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు ఉదాహరణగా వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించారన్నారు. ఈ పర్యటన వలన ఏపీలో ఉన్న వనరుల గురించి సింగపూర్ ప్రతినిధులకు అర్థమయ్యేలా చేసిందన్నారు. కచ్చితంగా ఇక్కడ పెట్టుబడులు పెడితే ప్రభుత్వ సహకారం ఎలా ఉంటుందన్నది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అని.. మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

### వరదలు వస్తే తక్షణమే సహాయక చర్యలకు

# అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

**బాపట్ల - నవభూమి :** వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం ఆయన ముందస్తు సమావేశం నిర్వహించారు.విపత్తుల నిర్వహణపై సూక్ష్మ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణానది వరద అకస్మాత్తుగా వస్తే మునిగే ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాల వివరాలు, జనాభా వివరాలు సేకరించాలన్నారు. తీర ప్రాంతంలో ఉన్న బాపట్ల జిల్లాకు తుపాను హెచ్చరికలు వస్తే ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గుర్తించాలన్నారు. దెబ్బతినే గృహాలు, ప్రాంతాలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు, జలమయం అయ్యే గృహాల వివరాలు ముందస్తుగా గుర్తించాలన్నారు. వరద, తుపాను, భారీ వర్షాలకు నష్టాలు, ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై వేరువేరుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతాలలో వర్షాలు అధికంగా కురవడం, డ్యాములలోకి వరద నీరు చేరుతుందన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. 14 నివాస ప్రాంతాలు మునిగే అవకాశం ఉందన్నారు. కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో బలోపేత చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ ప్రాంతాలలో గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు చిన్నారులను గుర్తించి వివరాలు పంపాలన్నారు. మర బోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలు ముందస్తుగా గుర్తించాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, పునరావాస కేంద్రాలలో పది రోజులు భోజన సదుపాయాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి 30 కుటుంబాలకు ఒక ఉద్యోగి అందుబాటులో ఉండేలా నియామకాలు చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతానికి ఒక మండల అధికారిని నియమించాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిపిఓ షాలెంరాజు, సంబంధిత విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యదర్శిగా విజిఏ దయాసాగర్



**ఎమ్మిగనూరు,జులై 31 (నవభూమి):** భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శిగా కౌన్సిలర్ దయాసాగర్ ను ఎన్నుకున్నారు. దయ సాగర్ మాట్లాడుతూ,తన పై నమ్మకం ఉంచి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు పార్టీకి రుణపడి ఉంటానని ఇందుకు అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ కి వి.జి.ఎ.దయాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తమ కార్యాలయం నందు పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ పార్టీలో చేరిన కొద్ది రోజులకే కర్నూలు జిల్లా కార్యదర్శిగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం కలిపిస్తూ బిజెపి కార్యదర్శిగా నియమించి నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పార్టీ పదవి తను బాధ్యతను మరింత పెంచిందని అన్నారు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బిజెపి బలోపేతనికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ ఆదేశాల మేరకు అందర్నీ సమన్వయ చేసుకుంటూ ప్రజల్లోకి వెళతామని కూటమి ప్రభుత్వం బిజెపి భాగ్యస్వామిని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అమలకు కృషి చేస్తామన్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపు పరిగెడుతుంది అందుకే మూడుసార్లు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు అని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంకు డైరెక్టర్ల పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకార మహోత్సవం





**దెందులూరు జులై 31 నవభూమి :** ఏలూరు స్థానిక గోకుల్ కళ్యాణ మండపంలో ఘనంగా డైరెక్టర్ల పదవి బాధ్యతలు స్వీకరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)పాల్గొని నూతనంగా నియమితులైన అధ్యక్షులు వారిని డైరెక్టర్లకు శుభాభినందనలు తెలిపారు.అల్లూరి సీతారామరాజు స్టేడియం మార్నింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు మేడపల్లి ఏసుబాబు ది.ఏలూరు టౌన్ రైట్స్ ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ లిమిటెడ్ లో డైరెక్టర్ గా ఎన్నికైన శుభ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తిపాటి నాగ విగ్నేశ్వర రావు,ఎం జి ఎఫ్.,గౌరవాధ్యక్షులు ఎస్.ఎం అక్బర్,మహిళా వాకర్ అధ్యక్షులు శ్రీమతి తానికొండ మేరీ మాణిక్యం,రవి దర్బార్ అధినేత జగదీష న్,జంపా సూర్యనారాయణ,కొమ్మా నాగరాజు,ఎస్.కె.సత్తార్,మరడాని అచ్యుతరావు,నేరుసుగురుమూర్తి, నజీర్,పి.జగదీశ్వరరావు,ఎస్.కె లాల్ సాహెబ్ తదితరులు పాల్గొని దుస్సాల్వతో,గజమాలతో,బొకేలను,ఆత్మీయ అభినందన జ్ఞాపికను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఏసుబాబు మాట్లాడుతూ మా పదవీ బాధ్యతల స్వీకార మహోత్సవానికి విచ్చేసి మాకు శుభాభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎంపీలు అంబికా, బి కె పార్థసారథి



**అనంతపురం జులై 31 నవభూమి** :హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి, నిధులు మంజూరు, ఇతర సమస్యల పరిష్కారాలు కోసం ఈరోజు ఢిల్లీలో పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లా ని, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని, కేంద్ర గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ని కలిసిన హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ . ఈ కార్యక్రమంలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌లో ప్రతి అర్జీకి పరిష్కారం కావాలి



**బాపట్ల - నవభూమి :** జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళీ గురువారం కలెక్టరేట్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉదయం కార్యాలయానికి వచ్చిన ఆయన, అనూహ్యంగా ప్రజా సమస్యల పరిష్కార విభాగం (పీజీఆర్ఎస్) సెల్‌లోకి వెళ్లి అధికారుల పనితీరును తనిఖీ చేశారు. కంప్యూటర్ వద్ద కూర్చొని పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఫిర్యాదుదారులకు స్వయంగా ఫోన్ చేసి, "అమ్మా, నేను మీ కలెక్టర్ మాట్లాడుతున్నా.. మీరు ఇచ్చిన ఫిర్యాదు పరిష్కారం అయ్యిందా?" అంటూ వారి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలి, అధికారుల పనితీరులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే పీజీఆర్ఎస్ సమర్థంగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు.

## పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తాం



**అనంతపురం, జులై 31 నవభూమి :**ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం అన్నదాత సుఖీభవ కార్యక్రమంపై సూచనలు, స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, గంజాయి, డ్రగ్స్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్ కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తామన్నారు. జిల్లాలో మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. సానుకూల ప్రజా అవగాహన కింద నగరంలో శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, వాహనాల తరలింపు, ఇతర అంశాలపై శ్రద్ధ పెట్టడం జరిగిందని తెలిపారు. ఇంతకుముందుకంటే శానిటేషన్ కార్యక్రమంలో మరింత పురోగతి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ రాజాస్వరూప్ కుమార్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి అమ్మవారికి ఇత్తడి పాదాలు , వెండి కాసుల పేరు సమర్పణ






**మాడుగుల ఆగస్టు 1 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో గల శ్రీ దుర్గా దేవి అమ్మవారికి గురువారం భక్తులు వెండి కాసుల పేరు , ఇత్తడి పాదాలు సమర్పించారు. గ్రామానికి చెందిన చిట్టిబాబు రమ్యశ్రీ దంపతుల కుమార్ ఉమాశంకర్ ఆర్థిక సహాయం తో దుర్గాదేవి అమ్మవారికి ఉత్తర పాదాలు సమర్పించారు. అలాగే బొంగరాల రాము కృష్ణవేణి దంపతుల కుమారుడు కుమార్తెల ద్వారా 12 తులాల వెండి కాసులు పేరు అమ్మవారు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నున్నా శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు శ్రీనాధు శ్రీనివాసరావు , అధ్యక్షులు ఎస్.కొండలరావు తదితరులు విరాళ దాతలను సత్కరించారు. అనంతరం అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డబురువారిపల్లిలో మృతి చెందిన ఎద్దుల దామోదర్ రెడ్డి

### భౌతికాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె





**అనంతపురం జులై 31 నవభూమి :**ఓడి చెరువు మండలం డబురువారిపల్లి లో మృతి చెందిన ఎద్దుల దామోదర్ రెడ్డి భౌతికాయానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. దామోదర్ రెడ్డి మృతి చెందారనే విషయాన్ని టిడిపి కార్యకర్తల సమాచారం మేరకు తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ గ్రామానికి విచ్చేసి మృతుడు దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. దామోదర్ రెడ్డి మృతి అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని దేవుణ్ణి కోరుకున్నారు.

## చివరి ఆకు వరకూ కొనుగోలు చేస్తాం

### చివరి ఆకు వరకూ కొనుగోలు చేస్తాం

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళీ

**బాపట్ల - నవభూమి :** జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లపై అధికారులతో కలెక్టర్ జె. వెంకట మురళీ మంగళవారం ఆరా తీశారు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేట్ కంపెనీలు కొనుగోలు చేస్తున్న పొగాకు రకాలపై కలెక్టర్ రేట్ ప్రాంగణంలో పొగాకు రకాలను పరిశీలించారు. రైతుల నుంచి మార్క్‌ఫెడ్ నాణ్యమైన పొగాకును కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో రూ.40 కోట్ల విలువైన బ్లాక్ బర్లీ కొనుగోళ్లు జరిగినట్లు కలెక్టర్ వెల్లడించారు. తొలి దశలో 14,800 టన్నుల కొనుగోలు లక్ష్యంగా ఉండగా, ఇప్పటికే 5,000 టన్నుల కొనుగోలు పూర్తయిందన్నారు. చిన్న, సన్నకారు రైతులు సుమారు 3వేల మంది తమ పొగాకును విక్రయించారని తెలిపారు. త్వరలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని హామీ ఇచ్చారు.రైతులు ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించిన కలెక్టర్, రైతులు పండించిన చివరి ఆకు వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలో వెల్లంపల్లి, పొదిలి కొనుగోలు కేంద్రాల్లో కూడా బ్లాక్ బర్లీ కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోళ్లు జరుగుతున్నట్లు తెలిపారు.



# పసుపుమయంగా మారిన ఆమడగూరు

- ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు
- అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేది ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే
- ఎన్టీఆర్ కృషితోనే బీసీలకు రాజకీయ చైతన్యం
- పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు





**అనంతపురం జులై 31 నవభూమి :**ఆమడగూరు మండలంలో నిర్వహించిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా సాగింది.మండల కేంద్రంలో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు విచ్చేయడంతో అమడగూరు మండల కేంద్రం జనసంద్రంగా మారి పసుపుమయమైంది . ఆ మడగూరు మండలం కేంద్రంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమానికి, మండల ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన టిడిపి కన్వీనర్ గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మండల టిడిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలియజేశారు.గ్రామస్థులతో ఎమ్మెల్యే స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు . అక్కడి నుంచి టీడీపీ చైతన్య రథంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప ,టీడీపీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ యువ నాయకుడు శ్యామ్ బాబు ,మండల టీడీపీ కుటుంబ సభ్యులు తో కలసి అమడగూరు సబ్ స్టేషన్ వద్ద నుంచి పోలీస్ స్టేషన్,ఆమడ గురు బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప ,సర్పంచ్ షబ్బీర్ చేతుల మీదుగా అత్యంత ఘనంగా చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనేనని పేర్కొన్నారు. టిడిపిది బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని ఆయన విగ్రహాన్ని నార్మల్ మండల కేంద్రమైన ఆమడగూరు ప్రాంతంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.3వేలు పెన్షన్ల 4వేలకు పెంపు , డీఎస్సీ ద్వారా 16,347 మందికి టీచర్ పోస్టులు భర్తీ, రాష్ట్రంలో తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం రూ.8700 కోట్లు తల్లి ఖాతాలో జమ చేసిందని పేర్కొన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందించినట్లు తెలిపారు . రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20000 పెట్టుబడి సాయం కింద తొలి విడతగా రూ 7000 రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రూ. 24 కోట్లతో 610 సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో గోకులం షెడ్లు ,నీటి తొట్టెలు, బడుగు బలహీన వర్గాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి ఆపుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 193 చెరువులను నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మారుస్తామని వెల్లడించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కామెంట్స్...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగు తమ్ముళ్లను ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీలో సుపరిపాలన సాగుతోందని తెలిపారు . అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలు ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పార్టీ గెలుపు కోసం పనిచేసిన సుమారు 5000 మంది కార్యకర్తలకు పదవులు ,అభివృద్ధి పనులు కల్పించి తగిన న్యాయం చేశామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మాజీ మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తుంటే డోర్ టు డోర్ కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవధించిన బూత్ కన్వీనర్లు టిడిపి నాయకుల పైన తీవ్ర సహనాన్ని వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం సూచన మేరకు అప్పగించిన కార్యక్రమాల్లో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో టాప్ టెన్ లో ఒకటిగా నిలవాలని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి కార్యకర్తలకు సూచించారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు ఉదాహరణగా పార్టీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డికి మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ఆదినారాయణ, హైదరవలికి డైరెక్టర్లుగా గుర్తించి పదవులు అప్పగించామని గుర్తు చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేపట్టిన తెలుగు తమ్ముళ్లను ఆమడ గూరు సర్పంచ్ షబ్బీర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్ప, రాష్ట్ర పట్టణ ఉపాధి ఆర్థిక కల్పన కార్పొరేషన్ డైరెక్టర్ కాలే నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్ , తెలుగు యువత నాయకులు శ్యాంబాబు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి లు ఈ సందర్భంగా ప్రసంగించారు.

### వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు

# మార్గదర్శకులుగా ముందుకు రావాలి





**బాపట్ల - నవభూమి:** పి4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థల యజమానులు మార్గదర్శకులుగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి దిశా నిర్దేశం చేశారు. గురువారం, స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్, గ్రానైట్ మైనింగ్, కటింగ్, పాలిషింగ్, చేపలు, రొయ్యల హేచరీలు, చేనేత, రిసార్ట్ యజమానులు, ఐ టి సి అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకులు గా నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలన చేసి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలుగు సమాజానికి సంబంధించి ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అత్యధిక ధనవంతులు 10 శాతం ఎవరైతే ఉంటారో వారు అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేదలను అట్టడుగు స్థాయి నుండి పైకి తీసుకురావలనే లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయం అందించే వారిని మార్గదర్శకులని, సహాయం పొందే వారిని బంగారు కుటుంబాలని పిలవబడుతుందని అన్నారు. బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేసి వారి ద్వారా మార్గ నిర్దేశం చేయడమైనదని అన్నారు. ఎవరైతే ఆర్థికంగా నలిగిపోతున్నారో వారి అందరిని పేదరికం నుండి బయట పడేయడానికి ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశం అని ఆయన అన్నారు. దీనిలో అందరమూ భాగస్వాములై పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ ను నిర్మించాలని అన్నారు. బాపట్ల జిల్లా పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని ఆయన తెలిపారు. జిల్లాలో మధ్యతరగతి, పేదరికంలో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కడ బలవంతం లేదని, ఇలాగే చేయాలి అనే విధానం ఏమీ లేదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బాపట్ల జిల్లాలో నియోజకవర్గానికి సుమారు 10 వేలు బంగారు కుటుంబాలు చొప్పున 6 నియోజకవర్గాలకు గాను 60 వేల బంగారు కుటుంబాల నమోదుకు లక్ష్యంగా ఇచ్చారని ఆయన తెలిపారు. సమాజంలో అట్టడుగు పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను 5 ప్రతికూల అంశాలతో 5 అనుకూల అంశాలను ప్రాధాన్యత కింద, గ్రామ సభల ద్వారా బంగారు కుటుంబాలను నమోదు చేయడమైనదని ఆయన తెలిపారు. మార్గదర్శకులు, బంగారు కుటుంబాలకు ఎ విధంగా సహాయం చేయాలో వాటి గురించి ఆయన మార్గదర్శకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డబ్బు ఇవ్వడం ప్రధానం కాదని, బంగారు కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే వారికి ఏ రంగంపై ఆసక్తి ఉంటే ఆ రంగంలో శిక్షణ ఇప్పించి వారికి జీవనోపాధి కల్పించే అవకాశం ఉందన్నారు. ఒక వ్యక్తి 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఒక సంస్థ అయితే మీకు దగ్గరలో ఏ గ్రామం ఉంటుందో, ఈ సంస్థ ఎ గ్రామం పై ఆధారపడి ఉంటుందో, ఆ సంస్థ వల్ల ఏ గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారో ఆ గ్రామమును దత్తత తీసుకోవాలని అన్నారు. మార్గదర్శకులు బంగారు కుటుంబానికి ఒకసారి సహాయం చేస్తా అనే విధంగా కాకుండా, ఆ కుటుంబం ఆర్థికంగా కొంత మెరుగుపడే వరకు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులు ఆందోళనకు, అపోహకు గురికాకూడదని, వారికి స్వేచ్ఛ ఉంటుందని, వారు మధ్యలో మార్గదర్శకునిగా వైదొలగవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి విడత కింద 10 శాతం మంది బంగారు కుటుంబాలను మాత్రమే దత్తత కింద నమోదు చేయడమైనదని ఆయన తెలిపారు. జిల్లాలోని చెరుకుపల్లి లో యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆ కుటుంబాలకు 65 వేల రూపాయలు సొంత డబ్బులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ కుటుంబంలోని వారికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం జరిగిందని, వారి జీవనోపాధికి ప్రభుత్వం ద్వారా రుణాలు మంజూరు చేయడమైనదని ఆయన తెలిపారు. ఈ రకంగా మార్గదర్శకులు వారి పరిధిలో చదువుకొని ఉన్న వ్యక్తులకు ప్రభుత్వం అందించే నైపుణ్యత అభివృద్ధి శాఖ ద్వారా శిక్షణా తరగతులు ఇప్పించడానికి దోహదపడి, వారికి జీవనోపాధి అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సంస్థల యజమానులు వారు బంగారు కుటుంబాలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తారో తెలుపవలసిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి వారిని కోరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు జిల్లాలో 130 రైస్ మిల్లులు ఉన్నాయని, ఆ రైస్ మిల్లులో సాంకేతిక పరికరాల నిర్వహణకు,అకౌంటెంట్లుగా సిబ్బంది అవసరం ఉన్నదని, రైస్ మిల్లులో ఉన్న ప్రాంతంలోని బంగారు కుటుంబాల వివరాలు తెలిపిన యెడల వారిలో చదువుకున్న వ్యక్తులకు శిక్షణా తరగతులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ శిక్షణా కాలంలో వారికి, వారి కుటుంబాలకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. శిక్షణ అనంతరం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ యజమానులు, రిసార్ట్ పరిసర ప్రాంతాలలోని వారికి రిసార్ట్లో క్లీనింగ్, నిర్వహణ మొదలగు వాటిపై శిక్షణా తరగతులు ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని వారు తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ ఛాయిస్ కంపెనీ వారు వారి కంపెనీలో 1500 మంది మహిళలకు జీవనోపాధి కల్పించామని వారు కలెక్టర్ కు వివరించారు. ఐటీసీ సంస్థ జిల్లాలో అతి పెద్ద వ్యాపార రంగంగా ఎదిగిందని, వారు ఒకటి లేక రెండు గ్రామాలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు ఐటీసీ అధికారులు వారి సంస్థ యాజమాన్యంతో చర్చించి బంగారు కుటుంబాల దత్తతకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వం నుండి అన్ని పథకాలను బంగారు కుటుంబాలకు అందజేయుటకు అధికారులు నిరంతరము కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులు ఆ కుటుంబాలకు ప్రభుత్వ పథకాల అందుతున్నాయో లేదో తెలుసుకొని వారికి ప్రభుత్వ పథకాలు పొందే విధంగా చొరవ చూపాలని ఆయన తెలిపారు. సూర్యలంక రోడ్ లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ అధికారులతో సంప్రదించి బాపట్ల పరిసర ప్రాంతాల్లోని యువతకు శిక్షణ ఇచ్చి వైమానిక, నేవీ, మిలిటరీ, పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా సహకరించాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్య ప్రణాళిక అధికారికి జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.మార్గదర్శకుల వివరాలను రూరల్ లో ఎంపీడీవోలకు, అర్బన్ లో మున్సిపల్ కమిషనర్లకు ట్యాగ్ చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సిపిఓ మరియు పిడి డిఆర్డిఏ లకు సూచనలు జారీ చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రజా ప్రతినిధులను కలిసి ఈ కార్యక్రమంలో వారు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఈ విషయమే ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి మనిషికి వ్యక్తిగత తృప్తి అనేది ఒకటి ఉంటుందని, పేదలకు సహాయ పడినప్పుడు ఆ తృప్తికి సార్థకత ఉంటుందని ఆయన అన్నారు. మార్గదర్శకులకు ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు ఉంటుందని, వారికి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షాలేం రాజు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, మత్స్య శాఖ డిడి గాలి దేవుడు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ అమీర్ బాషా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, జి ఎం డి ఐ సి రామకృష్ణ, ఎడి మైన్స్ రామచంద్ర, వాణిజ్య రంగంలో ఆర్థికంగా ఎదిగిన వ్యాపార సంస్థ యజమానులు , తదితరులు పాల్గొన్నారు.

# 10 మంది మందుబాబులకు జైలు శిక్ష

**బాపట్ల - నవభూమి :**మద్యం సేవించి వాహనం నడిపే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందికి చీరాల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కాత్యాయని 3 రోజుల జైలు శిక్ష విధిస్తు గురువారం తీర్పు వెలువరించారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన పి.శివయ్య , కె.రత్తయ్య , జీ.జాలయ్య , ఎల్. శ్రీనివాసరావు , జీ. పిచ్చయ్య , దూదేకుల శివకృష్ణ , ఎస్.బాలాజీ , పి.నాగార్జున , పి. సుభాని , ఎమ్. శ్రీనివాసరెడ్డిలపై కేసులు నమోదు చేశారు. వారిని గురువారం చీరాల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కాత్యాయని ఎదుట హాజరు పరచగా మూడు రోజులు జైలు శిక్ష విధించారు. పట్టుబడిన వారు మొదటిసారి నేరం చేసినందున వారిలో మార్పు తీసుకువచ్చే ఉద్దేశంతో జైలు శిక్ష క్రింద మూడు రోజులపాటు స్వచ్ఛందంగా కోర్టు పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. కోర్టు ఆదేశాలను పాటించని వారికి 15 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి వలన రోడ్డు ప్రమాదాలు, ఇతర అనేక ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టంలు సంభవిస్తున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు స్వతహాగా ప్రమాదాలకు గురికావడంతో పాటు, ఎదుటి వారికి కూడా హాని కలిగిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని



**బాపట్ల - నవభూమి :** బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో పేర్కొన్నారు.గురువారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ విజయవాడ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,సానుకూల ప్రజా దృక్పథం, నీటిపారుదల సమస్యల పై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్న క్యాంటీన్లో, భోజనం యొక్క నాణ్యత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రేపల్లె,అద్దంకి,చీరాల మున్సిపల్ కమీషనర్లతో సమన్వయం చేసుకొని అన్న క్యాంటీన్ల నిర్వహణను, ప్రజా స్పందనను మెరుగుపరచాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలోని నీటిపారుల శాఖకు సంబంధించి 18 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, 22 పంచాయతీరాజ్ కు సంబంధించి ట్యాంకులు, బాపట్ల అర్బన్ లో ఒక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, 131 త్రాగునీటి ట్యాంకులు ఉన్నాయని వాటి మరమ్మత్తులు, పునరుద్ధరణకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులకు సూచనలు చేశారు. ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు నీటితో నింపి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, సిపిఓ షోరూం రాజు, డి ఆర్ డి పి డి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఎస్సీ మురళీకృష్ణ,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## సాతనూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పదవి విరమణ



**కోసిగి.జులై31 (నవభూమి)** ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సర్వసాధారణం అని ఎమ్మిగనూరు సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి (ఐపిఓ) నాగరాజు అన్నారు. గురువారం మంత్రాలయం మండలం తుంగభద్ర సబ్ పోస్ట్ ఆఫీస్ నందు సాతనూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టారుగా నేడు పదవీవిరమణ చేసినా మహామ్మద్ ఉసేని ని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఐపిఓ నాగరాజు, మెయిల్ ఓవర్సీస్ దివాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత 35 సంవత్సరాలుగా తన సర్వీస్ నందు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాతనూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టారుగా పి.మహమ్మద్ ఉసేని పనిచేసి,నేడు పదవీవిరమణ పొందారని,ఆయన శేషజీవితాన్ని ఆయురారోగ్యాలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, గోవిందు,కృష్ణ,శంకర్ రెడ్డి,పునీత్,యశ్వంత్, వెంకటేష్, రాంప్రసాద్, గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో హజ్ యాత్ర ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణ



**గుంటూరు, జూలై 31 (నవభూమి)** హజ్ యాత్రికులకు శుభవార్త. విజయవాడను మళ్లీ హజ్ ఎంబార్కేషన్ పాయింట్గా కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ తెలిపారు. ఈ నిర్ణయంతో ఇకపై ముస్లిం యాత్రికులు హజ్ కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. విజయవాడలోని గన్నవరం విమానాశ్రయంలో హజ్ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, కృషి ముఖ్యపాత్ర పోషించిందని ఖలీలుద్దీన్ పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖకు స్పందనగా ఈ కీలక నిర్ణయం వెలువడినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మైనారిటీ %ఒ% న్యాయశాఖ మంత్రి ఫరూఖ్, కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజులకు ఖలీలుద్దీన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణ ముస్లిం హజ్ యాత్రికులకు ఒక చారిత్రక నిర్ణయం. రాష్ట్రం నుంచే హజ్ యాత్ర ప్రారంభించే అవకాశం కలిగినందుకు ముస్లిం సోదరులు ముఖ్యమంత్రికి హర్షాతిరేకాలతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు," అని ఖలీలుద్దీన్ అన్నారు. భవిష్యత్తులో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంలో మరిన్ని ఆధునిక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు ముస్లింల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని మహమ్మద్ ఖలీలుద్దీన్ కొనియాడారు.

## కోసిగి విద్యాశాఖ అధికారిగా బాలయ్య




**కోసిగి.జులై 31 (నవభూమి)** కోసిగి మండలం విద్యాశాఖ అధికారి1 గా కె. బాలయ్య ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఈ మేరకు నూతన ఎంఇఓ 1 బాలయ్య గురువారం నాడు కోసిగి ఎంఈఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆలూరు మండలం హొలేబీడు ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ పై కోసిగి ఎంఇఓ 1 గా రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనుకబడిన మండలమైన కోసిగి మండలంలో అక్షరాస్యత పెంపుదల కు కృషి చేస్తానన్నారు.విద్యకు సంబంధించి మండలంలో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఇప్పటివరకు కోసిగి మండలం ఇంచార్జ్ ఎంఈఓ 1 ఉన్న మొయినుద్దీన్ మంత్రాలయం మండలంలోని పూర్తిస్థాయి బాద్యలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరించిన మంత్రి సత్యకుమార్

### ధర్మవరం నుంచి మాధవ్ కి పట్టు వస్త్రాలు

**అనంతపురం జూలై 31 నవభూమి :** భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ గురువారం నాడు శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయానికి పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆత్మీయంగా స్వాగతించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గపు ప్రత్యేకతను ప్రతిబింబించే అందమైన పట్టు వస్త్రాలు మరియు నిమ్మలకుంట గ్రామంలో తయారయ్యే ప్రసిద్ధి పొందిన వాల్ హంగింగ్ లెదర్ పెప్పెట్లు (చర్మ కళా ఉత్పత్తులు) బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనేక మంది ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాధవ్ గారికి అందించిన ఈ బహుమతులు ధర్మవరం ప్రాంత కళ, సంప్రదాయాల ప్రతీకగా నిలిచాయి. ముఖ్యంగా నిమ్మలకుంట చర్మ కళా ఉత్పత్తులు భారతీయ హస్తకళల గొప్పతనాన్ని చూపిస్తాయనీ, బీజేపీ నాయకత్వం స్థానిక కళలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని సత్య కుమార్ యాదవ్ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పి.వి.ఎన్. మాధవ్, జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి అన్ని స్థాయిల్లో కృషి చేస్తానని తెలిపారు. ధర్మవరం నుంచి తమకు అందిన ఆదరణ తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు.



## రైతులకు లాభసాటి వ్యవసాయం, వారి జీవన ప్రమాణాలు పెరిగేలా
# గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



**బాపట్ల - నవ భూమి :** రైతులకు లాభసాటి వ్యవసాయం, వారి జీవన ప్రమాణాలు పెరిగేలా గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు పంపిణీ చేయనున్న కార్యక్రమాన్ని వేడుకగా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజల విశ్వాసానికి తగినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుపరిపాలన అందించడమే లక్ష్యమన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనంపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతులను చైతన్య పరచడం ద్వారానే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్నింటిలోకి తెస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రజలకు బాధ్యతగా సేవలందించేలా వాట్సాప్ గవర్నెన్స్ వస్తుందన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. లోపాలు సవరించడానికే ఆర్ టి జి ఎస్ ,(రియల్ టైం గవర్నెన్స్ సిస్టం)ను ప్రవేశపెట్టామని, పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగు, సాగునీటి చెరువులన్నింటిని సమృద్ధిగా జలాలతో నింపాలన్నారు. వాటిపై నిర్వహణ, పర్యవేక్షణ ఉంటే సుస్థిర వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలతో వ్యవసాయ రంగంలో జిడిపి పెరుగుతుందని, ఈ విషయాలపై రైతులకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితా ఆర్ ఎస్ కె లు, సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల సందేహాలన్ని నివృత్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియ, సిపిఓ షాలెంరాజు, వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో
# ఆహ్లాదకరంగా గడపండి




**బాపట్ల - నవభూమి :** పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని పదవీ విరమణ పొందిన పోలీసులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. గురువారం పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. ఈ సందర్భంగా ఎస్పీ పదవీవిరమణ పొందిన పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, పోలీస్ సిబ్బందికి ప్రత్యేకముగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారి పిల్లల చదువులు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు, ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో పదవీవిరమణ పొందిన పోలీసు సిబ్బందికి లకు పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. పదవీ విరమణ పొందిన వారి వివరములు, బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన కాటూరి శ్రీనివాసరావు 1983 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిద హోదాలలో సుమారు 42 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి కానిస్టేబుల్ నుండి ఎస్ఐ స్థాయి వరకు వివిధ పదోన్నతులు బంగరు. బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆరవ వెంకట సత్యనారాయణ రెడ్డి 1992 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిద హోదాలలో సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు వివిధ పదోన్నతులు, బాపట్ల జిల్లా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రావూరి వెంకట శివ రెడ్డయ్య 1992లో ఏఆర్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ సివిల్ విభాగానికి కన్వర్షన్పై పై వచ్చారు. వివిద హోదాలలో సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు వివిధ పదోన్నతులు పొందారు .ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ పి.విజయసారది, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దిన్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకుమారి అంకిత భావంతో చేసిన సేవలు
# వెలకట్టలేనివి:కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం జూలై 31. నవభూమి ప్రతినిధి.** సుమారుగా 43 న్నర సంవత్సరాల పాటు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రెవెన్యూ విభాగంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పలువురు మన్ననలు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం డిఆర్ఓగా పనిచేసిన రాజకుమారి పదవి విరమణ సన్మాన వీడ్కోలు సభ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి సుదీర్ఘ కాలం రెవెన్యూ శాఖలో 1983 నుండి అంతగా టెక్నాలజీ లేని సమయంలో ఎంతో కష్టించి పనిచేస్తూ వచ్చారని , ముక్కు సూటిగా మాట్లాడే తత్వం ఆమె సొంతమన్నారు. ఆమె బావి జీవితం మనువలు మనవ రాన్లుతో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తీ మాట్లాడు తూ ఆమె సేవలు ప్రశంసనీయ మని సమర్థవంతంగా పనిచేసే పలువురికి ఆదర్శ%శీ% స్ఫూర్తిదా యకంగా నిలిచాయ నడంలో అతిశయోక్తి లేదన్నారు ఎంతో సమర్థత అంకిత భావం జవాబుదారితనంతో సమాజ అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు ఆమె చూపిన చొరవతో అందిం చిన సేవలు ఎంతో ప్రశంసనీ యమన్నారు. సిబ్బంది అందరికీ వారధిగా స్నేహపూరకు వాతా వరణం లో పనిచేసి ఎంతో ఖ్యాతిని శాఖపర%శీ% గా గడించా రన్నారు. భావి జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆమె ఆకాంక్షించారు. పలువురు వక్తలు ప్రసంగిస్తూఈరోజు మనమందరం ఎంతో గౌరవ ప్రదమైన, కానీ ఒకవైపు భావోద్వేగానికి లోనయ్యే ఘట్టంలో పాల్గొన్నా మన్నారు. మన జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చిన జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి రాజకుమారి రిటైర్మెంట్ కార్యక్రమం అందరి సమక్షంలో నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు . పదవీ విరమణ సన్మాన గ్రహీత రాజకుమారి మాట్లాడుతూ ఈరోజు నా ఉద్యోగ జీవితానికి ఒక ముఖ్యమైన మలుపు అని ఎంతో కాలంగా నాకు తోడుగా నిలిచిన ఈ శాఖను, సహెూ ద్యోగులు, స్నేహితుల్ని వదిలి వెళ్లడం నాకు ఎంతగానో కలత కలిగిస్తోందన్నారు. అయినా జీవితంలో ప్రతి ప్రారంభా నికి ఒక ముగింపు ఉండే విధంగా, ఈ ప్రయాణానికి కూడా ముగిం పు వచ్చిందన్నారు.రెవిన్యూ లో పని చేయడం నా జీవితంలో గొప్ప అనుభవమనీ ఇక్కడ నేర్చుకున్న పాఠాలు, పొంది న అనుభవాలు, స్నేహాలు అన్నీ నాకు జీవితాంతం గుర్తుండి పోతాయన్నారు. ప్రతి ఒక్కరికి, నాకు చూపిన సహకారం, ఆదరణ, మరియు ప్రేమకు మనఃపూర్వ కంగా కృతజ్ఞతలు తెలుపు తున్నానన్నారు.నేను నన్ను నేను విశ్వసించేందుకు, ఎదగడానికి, మీరు అం దించిన తోడ్పాటు అపూర్వమని ఇది ఏమీ తేలికైన వీడ్కోలు కాదనీ కానీ మనం వేరుపడ్డా మన అనుబంధం అలాగే కొనసాగుతుందని ఆశిస్తున్నామ %శ్రీ%న్నారు మీ అందరికీ వ్యక్తిగ తంగా, వృత్తిపరంగా ఇంకా ఎక్కువ విజయాలు అందాలని ఆకాంక్షిస్తు న్నానన్నారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ల సార ధ్యంలో యోగానంద ద్వారా జిల్లాకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కిం చుకోవడంలో పాలుపం చుకోవడం సంతోషం గా ఉందన్నారు. విదేశాలలో వివిధ కారణాల మూలంగా ఇబ్బందులు పడుతున్న 23 వ్యక్తులను స్వదేశాన్ని తీసు కురావడంలో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ వారు చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవోలు పీ శ్రీకర్ కే మాధవి డి అఖిల, ఏవో కాశీ విశ్వేశ్వర రావు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధి దివాకర్ జిల్లా అధికారులు తాసిల్దారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## అభినవ తాన్సేన్ మహమ్మద్ రఫీ.. బాపట్లలో ఘనంగా వర్ధంతి సభ



**బాపట్ల, జూలై 31 (నవభూమి)** చలనచిత్ర నేపథ్య గాత్రంలో అజరామరమైన స్థానం సంపాదించిన మహనీయ గాయకుడు మహమ్మద్ రఫీ 45వ వర్ధంతి సభ బాపట్లలో ఘనంగా నిర్వహించబడింది. జమీందార్ పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజాకవి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మహమ్మద్ రఫీ చలనచిత్ర నేపథ్య గాత్రానికి ఒక నిఘంటువు వంటి వారు. 'పదండి ముందుకు', 'భలే తమ్ముడు', 'తల్లా? పెళ్లామా?', 'ఆరాధన', 'అక్బర్ సలీం అనార్కలి' వంటి తెలుగు చిత్రాలలో కూడా రఫీ గానం చేసి తెలుగు సంగీత ప్రేమికులను మురిపించారు" అని కొనియాడారు.సభలో పాల్గొన్న సాహితీ భారతి సభ్యుడు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ, "మహమ్మద్ రఫీ దాదాపు 17 భాషలలో పాటలు పాడారు. ఆయన 6 ఫిలిం ఫేర్ అవార్డులను అందుకున్నారు" అని వివరించారు.కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ, "రఫీ ఆలపించిన 'నా మది నిన్ను పిలిచింది గానమై', 'గోపాలబాల నిన్నే కోరి', 'గుమ్మా గుమ్మా గుమ్మా', 'బహారో ఫూల్ బర్సావో', 'చౌదవీ కా చాంద్ హెూ', 'బాబుల్ కి దువాయే లేతీ జా', 'క్యా హువా తేరా వాదా' వంటి గీతాలు శాశ్వత గుర్తుగా నిలిచిపోయాయి" అని తెలిపారు.ఈ సభలో రావూరి నరసింహ వర్మ, మద్రి మాల్యాద్రి రావు, ఎం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె. కాళిదాసు తదితరులు పాల్గొని మహమ్మద్ రఫీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## దిష్టిబొమ్మ దహనం కేసు.. ఒంగోలు కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**ఒంగోలు, జూలై 31(నవభూమి):**2020 అక్టోబర్ నెలలో జరిగిన నిరసన కార్యక్రమానికి సంబంధించి నమోదైన కేసులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు ఈరోజు ఒంగోలు కోర్టుకు హాజరయ్యారు.కేంద్ర బీజేపీ నాయకులు రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, ఒంగోలు నగరంలోని సుందరయ్య భవన్ రోడ్డులో ఉన్న బీజేపీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారని ఆరోపణల నేపథ్యంలో, ఒంగోలు టౌన్ వన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.ఈ కేసులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బి.ఆర్. గౌస్, రాష్ట్ర ఎస్సీ విభాగం కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జునరావు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రసూల్, ఆదినారాయణ రెడ్డి, కొప్పోలు సుబ్బారావు, ఒంగోలు మండల అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకోబు తదితరులు ఈరోజు ఉదయం ఒంగోలు కోర్టుకు హాజరయ్యారు.కోర్టు పరిసరాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు తదుపరి విచారణకి తేదీ విధిస్తూ కోర్టు ఈరోజు విచారణను ముగించింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నిరసన హక్కు అందరికీ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పౌరహక్కుల ఉల్లంఘనపై తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

## నందిరాజుతోటలో ప్రాథమిక సహకార సొసైటీ ప్రమాణ స్వీకారం మహెూత్సవంలో వేగేశన

**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలో ప్రాథమిక సహకార సొసైటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని సభ్యులు తాతా హరి చంద్ర ప్రసాద్ , పల్లప్రోలు శంకర్రావు, కోకి హరిబాబు రెడ్డి తో ప్రమాణ స్వీకారం చేయించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందుల బాలకోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

